# 3

# పౌలు కన్నులగుండా

## (ఫిలిప్పీయులకు 1:12-20)

మీరు బహుశ ఈ సామెతను వినేవుంటారు “జీవితము నీ చేతికి నిమ్మకాయనిస్తే నిమ్మరసం చేయండి.” ఉదాహరణ చాలా స్పష్టంగా ఉంది: నిమ్మరసం స్వాభావికంగా చాలా పులుపు, కానీ చల్లని నీరు మరియు పంచదారతో కలిపిన కొద్ది నిమ్మరసం ఒక సేదతీర్చెడి నిమ్మరసం లేదా షరబత్‌గా మారుతుంది. ఈ పోలిక చాలా యుక్తమైనదిగాయుంది. జీవితం కొన్నిసార్లు మనకు “నిమ్మకాయను” అందించవచ్చు. నిమ్మకాయ అనగా రుచిలేని పరిస్థితులు అలా జరిగినప్పుడు మనము పరిస్థితులను సహించడానికి ప్రయత్నిస్తాము - లేదా దానిలోని మంచిని గ్రహించడానికి ప్రయత్నిస్తాము. మనము మన జీవితములోని “నిమ్మకాయ” వంటి రుచిలేని పరిస్థితులను రుచికరమైన “నిమ్మరసంగా” మార్చుకొనవచ్చును.

పౌలు ఈ సామెతను వినియుండవచ్చు, కానీ ఆయన దాని వెనుక దాగి ఉన్న వేదాంతమునందు నమ్మకముయుంచియున్నాడు. క్రైస్తవుడైనప్పటి నుండి ఆయన చేతికి “ఒక వ్యాగన్ లోడ్” నిండా “నిమ్మకాయలు” అప్పగించబడినవి. అపొస్తలుల కార్యములు ఆయన ఎడల జరిగిన కొన్ని కరకు అపచారాలను నమోదు చేసింది (అపొస్తలుల కార్యములు 9:1–23:11 చూడు), కానీ అది ఆయన ప్రభువు కొరకు సహించిన దానిలో ఒక భాగము మాత్రమే (2 కొరింథీయులకు 11:23–30). ఆయనకు కలిగిన కడపటి అవమానము, అన్యాయముగా ఖైదీనీ చేయుట. ఆయన కైసరయలో రెండు సంవత్సరాలు గడిపాడు (అపొస్తలుల కార్యములు 23:12–26:32). తరువాత కైసరుకు అభ్యర్థించుట ద్వారా (అపొస్తలుల కార్యములు 25:10–12), రోమాకు పంపించబడ్డాడు (అపొస్తలుల కార్యములు 27:1–28:15). పౌలు ఫిలిప్పీయులకు పత్రికను వ్రాసేటప్పటికే రెండు సంవత్సరాలు ఆ పట్టణమునందు ఖైదీగా ఉంచబడ్డాడు (అపొస్తలుల కార్యములు 28:30; 28:16–31 చూడు). (ఈ పుస్తకములోని అనేక వివరాలు పౌలు ఈ లేఖ రోములో మొదటిసారి ఖైదీగా ఉంచబడి యుండినప్పుడు వ్రాసియుండవచ్చును అని, అదే విధంగా పౌలు విడుదల పొందబోతున్నాడనే విషయమును గూర్చి సూచించుచున్నాయి [2:24].)

ఆయన ఒక *సువార్తికునిగా* రోమాకు వెళ్ళాలనుకున్నాడు (రోమీయులకు 1:10, 11, 13; 15:22–24); దానికి బదులు ఆయన అక్కడ ఒక ఖైదీగా ఉంచబడినాడు! యిలాంటి పరిస్థితులలో ఇతరులైతే తమను గూర్చే జాలిపడతారు కానీ, పౌలు ఎటువంటి దుఃఖాన్ని కలిగియున్నట్టు ఈ వాక్య భాగము సూచించలేదు.

పౌలు ఎట్లు తన “నిమ్మకాయ”ను తీసుకొని “నిమ్మరసం”గా చేయగలిగాడు? తనకు జరిగినవాటన్నింటి పట్ల పౌలు యొక్క *వైఖరి* వెనుక ఈ ప్రశ్నకు సమాధానము దాగియుంది. అవును, ఇప్పటికే ఇటువంటి మంచి వైఖరిని వృద్ధి చేసుకొనుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి మనము జ్ఞాపకం చేసుకొన్నాం. కానీ ఈ ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికను చదువుటలో మనం మరల మరల దీనిని గూర్చి వింటాము. ఒక విధంగా ఈ పత్రిక సరియైన వైఖరి

యొక్క అవసరము గూర్చినదైయుంది:

> క్రీస్తు యేసుకు కలిగిన యీ *మనస్సు* మీరును కలిగియుండుడి (2:5; నొక్కి చెప్పింది నాది).

> కాబట్టి మనలో సంపూర్ణులైన వారమందరము ఈ *తాత్పర్యమే* కలిగియుందుము (3:15ఎ; నొక్కి చెప్పింది నాది).

> మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, *వాటి మీద ధ్యానముంచుకొనుడి* (4:8; KJV; నొక్కి చెప్పింది నాది).

పౌలును రోమాలో మీరు చూసియున్నట్లయితే, చాలా అనుభవం గల సువార్తికుడు బంధకాలలో బంధించబడియుండుట చూచెదరు. ఫిలేమోనుకు 9, అపొస్తలుల కార్యములు 28:20, మరియు ఎఫెసీయులకు 6:20 చదువుము. ఈ రెండు వాక్యభాగాలలోని “బంధకాల”కు గ్రీకు పదము (*halusis*) యొక్క అర్థము “ఒక చిన్న గొలుసు ఖైదీ మనికట్టుకు మరియు కాపలాగాయుంచబడిన సైనికుని మనికట్టుకు కట్టబడి ఖైదీ తప్పించుకొనుటకు అసాధ్యమవులాగున ఉండును.”[1] పౌలు పై ఉంచబడిన నిర్బంధములు మరియు అవమానము నీవు ఆలోచిస్తే నీవు జాలితో తలను ఊపుట లేదా కోపపడుటకు శోధించబడెదవు. ఏది ఏమైనప్పటికి, మీ యొక్క దృష్టిని చూడగలిగే వాటిపై నుండి చూడలేని వాటి వైపుకు మార్చండి: పౌలు యొక్క హృదయం. పౌలు తన పరిస్థితిని చూచినప్పుడు తాను దీనిలో విషాదాన్ని చూడలేదు గాని విజయాన్ని చూసాడు. ఆయన తనుతాను ఒక బాధించబడినవానిగా అనుకొనలేదు గాని విజేతగా ఆలోచించెను.

ఈ పాఠంలో, మన సవాలంతా కూడా అపొస్తలుని కన్నులతో చూడవలసినదైయుంది. ఆయన చూసినట్లుగా పరిస్థితులను చూచుట. అలాగు చేయుట ద్వారా బహుశ నీవు నేను జీవితమును అనుకూలంగా చూచుట నేర్చుకుంటాము.

### ఆయన దేవుని పని వృద్ధిచెందుటను చూసెను (1:12–14)

మనము పౌలు పత్రిక యొక్క ప్రధాన భాగమునకు చేరుకున్నాము. వ్యక్తిగతమైన వివరణతోను మరియు తన ప్రమాణమును గూర్చి తెలుపుతూ ప్రధాన భాగమును ప్రారంభించుట వాడుక. ఆయన కన్నులు ఆయన మీదకాక యేసు మీదను మరియు సువార్త మీదను ఉంచియున్నాడు.

ఆయన “మీరు తెలుసుకొనగోరుచున్నాను” (12ఎ వచనం) అని ప్రారంభించెను. పౌలు “సహోదర,” “సహోదరులారా” అనే మాటలను ఎంతగానో ఇష్టపడతాడు. అవి ఒక కుటుంబ సంబంధాలను సూచిస్తున్నాయి. ఈ మాటలు మొత్తముగా ఈ పత్రికలో 130 సార్లు లేదా అంతకంటే ఎక్కువగా వాడబడ్డాయి. నాలుగు అధ్యాయములు గల ఈ భాగములో మొత్తం 9 సార్లు ఉపయోగించబడింది (12, 14; 2:25; 3:1, 13, 17; 4:1, 8, 21 వచనాలు).

నా పరిస్థితులు “నాకు సంభవించినవి సువార్త మరి ఎక్కువగా ప్రబలమగుటకే సమకూడెనని మీరు తెలిసికొనగోరుచున్నాను” అని కొనసాగించాడు. “నా పరిస్థితులు” అనే వాక్యభాగము పౌలు గతములో అనుభవించిన సమస్త శ్రమలు మరియు వర్తమానములో

సహిస్తున్న వాటన్నింటిని కలిగియున్నాయి. ఆయన త్వరగా దానిని: "నాకు సంభవించినవి" అను రెండు మాటలలో ముగించెను.

ఆయన మనస్సు సమస్యలపై కేంద్రీకరించబడలేదు, కానీ వృద్ధిపైనే: "సువార్త మరింత ప్రబలుటపైనే" ఉంచియున్నాడు. "సువార్త" అనే పదము *ఇవాంజలిస్* అనగా "మంచివార్త" అనే మిశ్రమ గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది.

అపొస్తలుడు సువార్త వ్యాప్తిని గూర్చి మాట్లాడినప్పుడు ఆయన అందమైన చిత్రమును ఉపయోగించెను. "ప్రబలమగుట"గా (*prokope*) తర్జుమా చేయబడిన పదము క్రియారూపంలో ఉంది. "ముందుకు కొనసాగు" (*prokoptein*) అను అర్థమిచ్చు గ్రీకు మిశ్రమ పదము నుండి వచ్చియున్నది.[2] "వాస్తవముగా ఈ పదము చిట్టడవి గుండా మార్గము చూపు మార్గదర్శకుడు గూర్చి ఉపయోగించబడింది."[3] అదే విధంగా ఈ పదము సైన్యానికి ముందుండి వారి మార్గానికి ఆటంకం కలిగించు చెట్లను నేలమట్టుకు నరికి వారికి మార్గము సిద్ధము చేయు ఆర్మీ ఇంజనీర్ల యొక్క క్రియను వర్ణించుటకు ఉపయోగించబడింది.[4] ఇది తరచూ ఒక నూతన రాజ్యాన్ని ఏర్పరుస్తుంది.[5] పౌలు యొక్క చెర సువార్తకు "మార్గమును సిద్ధపరిచింది!"

**తప్పిపోయిన వారితో కలయిక**

తన చెర వలన సువార్తకు జరిగిన వృద్ధిని గూర్చి పౌలు రెండు ఉదాహరణలను యిచ్చెను. మొదటిది తప్పిపోయిన వారితో కలుసుకొనుట. పౌలు యెరూషలేములో చెరలోయుంచబడినప్పటినుండి అనేక అద్భుతమైన సువార్త ప్రకటించు అవకాశాలను కలిగియున్నాడు. ఆయన యూదా మహాసభ ముందును, రోమా గవర్నరుకును, మరియు ఇతర ఉన్నత అధికారులకు, రాజుకు కూడా సువార్త ప్రకటించే అవకాశం కలిగియున్నాడు (అపొస్తలుల కార్యములు 23:1; 24:10, 24, 25; 25:23; 26:1). అయితే రోములో పౌలు బంధకాలలో ఉన్నప్పుడు లభించిన ఫలితాలకంటె ఈ అవకాశాలేవి అంత ఫలభరితమైనవి కావు (అపొస్తలుల కార్యములు 28:16). "సువార్త ప్రబలమును" గూర్చి మాట్లాడిన తరువాత (ఫిలిప్పీయులకు 1:12), "నా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారికందరికిని తక్కినవారికందరికిని స్పష్టమాయెను" అని పౌలు అన్నాడు.

"ప్రేతోర్యమను సేన" అని ఆంగ్లీకరించబడిన గ్రీకు పదము "ప్రేతోర్యిం" అని. కొందరు ఇది చక్రవర్తి యొక్క రాజ భవనమును సూచిస్తుందని అనుకుంటారు (KJV చూడు). సువార్త కైసరు రాజ భవనానికి వ్యాప్తిచెందియుండుట నిజమైయుండగా (4:22), 1:13లో ఉపయోగించినట్లు ఈ పదము ప్రెయిటోరియన్‌గార్డ్ (ప్రేతోర్యమను సేన)కు చెందినదని కొందరు పండితులు నమ్ముచున్నారు. రోమా సైన్యములో ఈ ఉన్నత సైనికులు శ్రేష్ఠమైన సైనికదళం, రోమా సామ్రాజ్యము యొక్క రక్షణ సేన ఈ సైనిక దళమును కలిగియుంది.[6] వారు పదివేల మంది యిటాలీయన్ సేనలు. వీరందరు ఒక సెంచూరియన్ (వంద సైనికులపై అధికారి) అను ఒక హోదాను కలిగియుండిరి. వారి ఇతర కార్యకలాపాలతో పాటు వారు చక్రవర్తి యొక్క ప్రవేటు అంగరక్షకులు. వీరు రోములో ఎక్కువ ప్రాబల్యమును ఉపయోగించారు. తరువాత వారు రోమా సామ్రాజ్యం యొక్క చక్రవర్తిని నియమించువారైయ్యారు. వారికి ప్రత్యేకమైన అవకాశాలు కల్పించబడియుండేవి, రెండింతల జీతం మరియు రోములో వారికి సొంత గృహాలు, 12 నుండి 16 సంవత్సరాలు తర్వాత వారు పదవీ విరమణ చేసినప్పుడు వారికి

రోమా పౌరసత్వము మరియు ధారాళమైన ఆర్థిక సహాయంవంటివి. పౌలు ఈ పటాలములకు అప్పచెప్పబడి వారిచేత సంరక్షించబడుటను బట్టి రోమా అధికారులు పౌలు కేసుకు ఎంత ప్రాముఖ్యత ఇచ్చిరో సూచించబడుతుంది.

పౌలును సంరక్షించుటలో, వారు అనుసరించిన ప్రణాళిక ఏమనగా ప్రతి 6 గంటలకు ఒకసారి షిఫ్ట్‌లు మారుట. కాబట్టి ప్రతిరోజుకి నలుగురు సైనికులను ప్రభావితం చేసే అవకాశం అపొస్తలునికి లభించింది. ఒకవేళ నా లెక్క సరియైనదైతే, రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 2,920 మందిని పౌలు కలిసియుండవచ్చు![7] వారితో సంభాషించియుండవచ్చు. సైనికులు ఏ సందేహము లేకుండా పౌలును ఒక బంధీగా అనుకొనియుంటారు కానీ తన కార్యకలాపాలు ఒత్తిడి సమయములో అతడు "ప్రేక్షకులను బంధించాడు":

- పత్రికలను వ్రాయించాడు, ఉదాహరణకు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక.
- తిమోతి, ఎపఫ్రొదితు వంటి స్నేహితులతో మాట్లాడెను (1:1; 2:25 చూడు).
- తనను చూచుటకు వచ్చిన వారికి బోధించాడు (అపొస్తలుల కార్యములు 28:17-31 చూడు).
- ఆయన ప్రార్థిస్తూ దేవునిని మహిమపరచాడు (ఫిలిప్పీయులకు 1:3, 4. అపొస్తలుల కార్యములు 16:25 చూడు, ఇందులో పౌలు దీనికంటే ముందుగా చెరలో యుంచబడినట్లు తెలుపుచూ, పౌలు తాను బంధీగాయుండినప్పుడు నిమగ్నమైన పనిని చూపుతుంది).
- ఆయనను పట్టుకొనిన వారితో మాట్లాడుతూ వారి ప్రశ్నలకు సమాధానం ఇచ్చాడు. (ఈ వాక్యభాగం తాను సైనికులతో మాట్లాడినట్లుగా చెప్పుటలేదు, కానీ ఇంత గొప్ప అవకాశాన్ని తాను కోల్పోవుటను మీరు ఊహించెదరా? రోమీయులకు 1:14-16 చూడు.)

ఒకవేళ పౌలు ముందుగా ప్రణాళిక ప్రకారం వాస్తవంగా రోముకు వెళ్ళియుంటె, రోమీయుల న్యాయ సభలో సువార్త ప్రకటించియుండివుంటే, బహుశ ఒక సైనికుడు కూడా ఆయన చెప్పేది వినుటకు ఆగియుండేవాడు కాదు. ఏది ఏమైనప్పటికి పగలు రాత్రి వారు ఆయనతో సంకెళ్ళను కలిగియున్నారు గనుక ఆయనను నిర్లక్ష్యం చేయలేకున్నారు. దేవుడు అద్భుతమైన రీతిలో పని చేస్తాడు!

ఈ సైనికులలో ఎవరైనా క్రైస్తవులయ్యారా? దైవ ప్రేరేపితం కాని పారంపర్యం ప్రకారం కొందరు అయ్యారు. కనీసం వారు పౌలు దేనికి ప్రాతినిధ్యం వహిస్తున్నదనే విషయాన్ని అర్థం చేసుకోగలిగారు. "తన యొక్క బంధకములు క్రీస్తు నిమిత్తమే" అని సమస్త ప్రేతోర్యమునకును *బాగుగా తెలిసిపోయిందని* అపొస్తలుడు చెప్పాడు (నొక్కి చెప్పింది నాది). ఏ నేరమును బట్టిగాక కేవలం క్రీస్తునందు విశ్వాసమును బట్టి పౌలు చెరసాలలోయున్నాడని వారు అర్థం చేసుకొనిరి. "ఏలాగనగా నా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారి కందరికిని తక్కినవారి కందరికిని స్పష్టమాయెను" అని NIV కలిగియుంది.

పౌలు కూడా "తన బంధకాలు క్రీస్తు నిమిత్తమే అని" "తక్కినవారందరికిని" స్పష్టమాయెనని చెప్పాడు (13ఎ వచనం). "తక్కినవారందరికి" అనే మాట అపొస్తలులచే

ప్రభావితులైన వారందరిని కలిపి చెప్పబడింది. (వీరిలో ఒకడు తప్పించుకుపోయిన ఒనేసిము అనే బానిస కూడా; ఫిలేమోను 10–21 చూడు.) రోమాలో వార్తలు వేగంగా పాకిపోయాయి. బహుశ పౌలు కైసరు కుటుంబ సభ్యులను మార్చుటలో తన వంతును కలిగియుండవచ్చును (4:22 చూడు). దేవుని యొక్క సందేశకారుడు బంధించబడియుండవచ్చు, కానీ దేవుని సందేశము బంధించబడి యుండలేదు (2 తిమోతి 2:9 చూడు)!

అందును బట్టి తన బంధకాలకు ఫలితము సువార్త ఎలా ప్రబలిందనుటకు మొదటి ఉదాహరణ ఏదనగా నిజంగా వాక్యము ప్రబలుటకు గల ఒక అద్వితీయ అవకాశము. ఇంతకు ముందుగానే చెప్పిన ప్రకారం మీరు నేను "బంధకాలలో" అనేక విధాలుగా "బంధించబడియున్నామని" అనుకొనవచ్చు - కానీ "బంధకాలలో" అనేకులైన ఇతరులతో సువార్తను పంచుకోవటానికి అవకాశాన్ని కల్పించవచ్చును. పౌలు సైనికులతో బంధించబడియుండగా అనగా సైనికుల మణికట్టుకు కట్టబడియుండగా, వారు పౌలుకును కట్టబడియున్నారు. అలాగుండినప్పటికి కేవలం క్రైస్తవులు ఆశించిన దానికంటే తక్కువ పరిస్థితులకు "బంధించబడియుండలేదు" కానీ తరచూ క్రైస్తవేతరులు కూడా అవే పరిస్థితులలో "బంధించబడి" వారిని ప్రభావితం చేయుటకు అవకాశం కల్పించబడుచుండిరి. ఒక తల్లి ఇంటినిండా పిల్లలతో బంధించబడి ఉందని అనుకొన వచ్చును; కానీ ఆమె పిల్లలకు ప్రభువు మార్గమును బోధిస్తే (ద్వితీయోపదేశకాండము 6:7), దేవుని రాజ్యములో వారు చేసే మంచి పనులు ఎవరికి తెలుసు?[8] ఒక స్త్రీ తాను అవిశ్వాసియైన భర్తకు బంధించబడి యున్నాను అనుకొనవచ్చు. కానీ ఆమె అతనికి ఒక మంచి మాదిరిగా ఉండటానికి అవకాశం ఉంది (1 పేతురు 3:1, 2 చూడు). ఒక ఉద్యోగస్తుడు ఇష్టం లేని పనికి తాను "బంధించబడి యున్నానని" అనుకొనవచ్చును, కానీ చాలా మట్టుకు అట్టి పరిస్థితులు ఉద్యోగస్తులకు నేర్పే అవకాశం కలదు. అనేకమంది అనేక రకాలైన భౌతికమైన బలహీనతలకు "బంధించబడియుండవచ్చు," కానీ అటువంటి పరిస్థితులు క్రీస్తు సువార్త వ్యాప్తి కొరకు ఉపయోగించవచ్చు. కొందరు భౌతికమైన బలహీనతల వలన దేవునికి మరియు ఇతరులకు సేవచేయటానికి సమయం దొరికిందని, లేకుంటే అటువంటి సమయం ఉండేదికాదు అని అనుకొనిరి. నాకు తెలిసిన గృహనిర్బంధం చేయబడిన ఒక స్త్రీ కలదు. ఆమె ఇతరులను కాల్స్ ద్వారా, లెటర్స్ ద్వారా మరియు ఫోన్‌కాల్స్ ద్వారా ప్రోత్సాహిస్తూ వుండేది.

### రక్షించబడిన వారికి ధైర్యము

తన బంధకాలలో సువార్త ప్రబలుటకు ఎట్లు తోడ్పడినవో తెలుపుటకు పౌలు తన రెండవ ఉదాహరణ ఇచ్చియున్నాడు: రక్షించబడిన వారికి వారు ధైర్యమును ఇచ్చిరి. ఆయన యిలా రాశాడు, "మరియు సహోదరులైన వారిలో ఎక్కువమంది నా బంధకముల మూలముగా ప్రభువునందు స్థిర విశ్వాసము గలవారై, నిర్భయముగా దేవుని వాక్యము బోధించుటకు మరి విశేషధైర్యము తెచ్చుకొనిరి" (14 వచనం). తన తరువాత లేఖనాలలో చెప్పినట్లు ఇది అందరి యెడల వాస్తవము కాదు, కానీ అది అనేకుల విషయంలో వాస్తవం.

పౌలును బంధించుట ఇతరులకు ఎట్లు ధైర్యమును ఇచ్చెను? పౌలు తన యెడల అక్కరగల దేవునియందు నమ్మికయుంచియున్నాడు అని చూచినప్పుడు బహుశ అదియే దేవునిపై వారి యొక్క నమ్మకాన్ని పెంచియుండవచ్చును. శ్రమలయందు అపొస్తలుని

నమ్మిక చూచినప్పుడు వారికది ఏ తిరుగుబాటు వచ్చినా ఎదుర్కొనులాగున ధైర్యమును ఇచ్చియుండవచ్చును. దేవుడు బంధకాలలో ఉన్న మనుష్యుని ద్వారా గొప్ప విషయాలు చేయగలిగినప్పుడు, ఆయన మన ద్వారా కూడా తప్పక గొప్ప క్రియలను చేయును అని వారు హేతుబద్ధముగా ఆలోచించియుండవచ్చును. ఒక ప్రధాన దేవుని ప్రతినిధి యొక్క గమనము నిర్బంధించబడి యుండగా, సువార్త ప్రబలమగుటకు వారి ప్రయత్నాలను బహుశ పౌలు యొక్క దురవస్థ ముమ్మరము చేసెను.

ఆంగ్లంలోని 14వ వచనం "బోధించు" అనుదానికి బదులుగా "మాట్లాడు" అని ఉంది. "బోధించు" అను పదమునకు (*karusso*, "చాటించు") సాధారణ గ్రీకు పదములో యిమిడి యున్న అర్థం బహిరంగ ప్రకటనయని. అయితే యిక్కడ వాడిన సామాన్యమైన గ్రీకు పదము (*laleo* లాంటిది) యొక్క అర్థం "మాట్లాడుట" అని. ఈ వాక్యము బహిరంగముగా ప్రకటించుటను నొక్కి చెప్పుటు లేదని వ్యాఖ్యాన కర్తలు సూచించారు. కాని ఆ పదము ప్రతి క్రైస్తవుడు దినదినము సువార్తను పంచుకొనుటను సూచిస్తుంది (అపొస్తలుల కార్యములు 8:1, 4 చూడు).

క్రైస్తవ్యమును తొలిగా విమర్శించిన వారిలో ఒకడైన, సెల్‌స్స్ యిలా వ్రాశాడు, "చర్మమును శుభ్రము చేయువారు, ఉన్నిపనివారు, చెప్పులు కుట్టువారు, నిరక్షరాస్యులు, పామర జనులు సువార్త ప్రకటించుటకు ఆతృత కలిగియుందురు"[9] సెల్‌స్స్ దీనిని విమర్శయిని అనుకున్నాడు, కాని అది గొప్ప పొగడ్త. "వ్యాపారుని గల్లాపెట్టే, పన్ను కట్టించుకొనువారి బల్ల, రైతు నాగలి పిడి, వారి ప్రసంగ వేదికలు."[10] పౌలు యొక్క చెర ఇటువంటి గొప్ప ధైర్యమును క్రైస్తవులకు ఇచ్చియుండెను.

### దేవుని సువార్త ప్రకటించబడుటను అతడు చూసెను (1:15–18)

పౌలు కేవలం తాను ఖైదీగా ఉన్న అవమానము భరించుటయే కాకుండా కపట సహోదరులు ఆయనను మోసము చేసిరి, ఆయనకు హాని కలిగించుట వలననైన బాధను భరించవలసినదైయుంది. తీవ్రముగా క్రీస్తును ప్రకటించుట ద్వారా వారు ఇట్లు చేసిరి!

> కొందరు అసూయచేతను కలహబుద్ధిచేతను, మరికొందరు మంచిబుద్ధిచేతను క్రీస్తును ప్రకటించుచున్నారు. వారైతే నా బంధకములతో కూడ నాకు శ్రమ తోడుచేయవలెనని తలంచుకొని, శుద్ధమనస్సుతో కాక కక్షతో క్రీస్తును ప్రకటించుచున్నారు; వీరైతే నేను సువార్తపక్షమున వాదించుటకు నియమింపబడియున్నాననియెరిగి, ప్రేమతో ప్రకటించుచున్నారు (15–17 వచనాలు).[11]

"కొందరు" పౌలు కొరకై "ఇష్టముతో" మరియు ఆయన కొరకైన "ప్రేమను బట్టి" "క్రీస్తును ప్రకటించిరి." వాస్తవానికి "ఎక్కువ మంది" ఇట్లు చేస్తున్నారు (1:14). ఆయన వేటి కొరకై నిలిచాడో వేటిని చేయుటకు ప్రయత్నించుచున్నాడో దానిని బట్టి ఆయనను అభినందించిరి. "సువార్త పక్షమున వాదించుటకు ఆయన నియమించబడియున్నాడని" వారికి తెలుసును. ఈ పాఠ్యభాగములో "నియమించబడియున్న" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము "దైవికంగా నియమింపబడిన" అని అర్థమిచ్చునది. యేసుని గూర్చిన సువార్త తరపున వాదించుటకు పౌలు నియమింపబడియున్నాడు. త్వరలో ఆయన కైసరు న్యాయసభ

ముందు హాజరవవలసినదైయుండినదైనా ఆయన తనను గూర్చి తాను వాదించుకొనవలెనని ఆలోచన కలిగియుండలేదు; గాని క్రీస్తు పక్షమున వాదించ అక్కర కలిగియున్నాడు.

**దేని గూర్చి మనం ఖచ్చితముగా ఉండలేము**

ఏది ఏమైనప్పటికి, కొందరు సహోదరులు క్రీస్తును తప్పుడు ఉద్దేశముతో ప్రకటించి, పౌలు యొక్క దుఃఖమును పెంచతలంచిరి. వారెవరు? ఆ సహోదరులు అవిశ్వాసులైనవారు లేదా గతములో అపొస్తులను హింసించిన యూదులు కాకపోయియుండవచ్చు. సందర్భానుచితముగా పౌలు "సహోదరులారా" అని తన సహ యూదులకును, మరియు శారీరకంగా సహోదరులకు సంభోదించబడింది (1:14 చూడు); కానీ వారు "క్రీస్తును ప్రకటించియుండలేదు" (15 వచనం). అంతేకాదు, వీరు యూదా మత సంబంధ బోధకులు - అనగా యూదా క్రైస్తవులైయుండి రక్షించబడుటకు మోషే ధర్మశాస్త్రాన్ని పాటించవలసియుందని చెప్పినవారుకారు. పౌలు *వారి* యొక్క సందేశముతో ఎన్నడును సంతోషించినవాడుకాడు (గలతీయులకు 1:8, 9; 5:2-4), కానీ ఫిలిప్పీయులకు 1:18లో జ్ఞాపకము చేయబడిన వారి యొక్క సందేశమునందు పౌలు బహుగా సంతోషించినాడు. ఈ యొక్క వాక్యభాగమును జాగ్రత్తగా చదువవలెను. సమస్య *సందేశముతో* కాదుకానీ, సందేశకుల యొక్క *ఉద్దేశములో* సమస్య ఉంది.

పౌలు మనస్సులో ఉన్నవారు ఎవరని ఖచ్చితంగా చెప్పలేము, కానీ బహుశ వారు రోమాలో ఉన్న క్రైస్తవ సువార్తికులైయుండవచ్చు. పౌలు రోముకు చేరుకొన్న నాటికి ముందే సంఘము స్థాపించబడిన పట్టణాలలో రోమా ఒకటి. చట్ట ప్రకారం పౌలు "ఇతరుల యొక్క పునాది పై కట్టుటకు" ఆసక్తి చూపినవాడు కాడు (రోమీయులకు 15:20). అయినప్పటికి, ఆయన రోమా వెళ్ళాలని గట్టి, బలమైన కోరిక కలిగియున్నాడు (రోమీయులకు 1:11-15). దీనికి గల ఒక కారణం, బహుశ రోమా నుండి రోమా చుట్టు ప్రక్కల గల ప్రాంతాలకి సువార్త వ్యాప్తి చెందుతుందని ఆయనకు తెలుసు.

ఐదు సంవత్సరాలు లేదా అంతకంటే ముందు,[12] పౌలు రోమాలో ఉన్న సంఘానికి వ్రాసాడు మరియు రెండు డజన్‌ల కంటే ఎక్కువ క్రైస్తవుల పేర్లతో సంబోధించి వ్రాసెను (రోమీయులకు 16:3-16). ఆ పట్టణములో గల సంఘము పౌలు అక్కడికి చేరుకునే నాటికే సమర్థులైన అనేకమంది సువార్తికులతో దీవించబడినదనటంలో సందేహం లేదు.

దురదృష్టవశాత్తు, వీరిలో కొందరు పౌలును ఇష్టపడిన వారుకారు. ఎందుకో మనకు తెలియదు. వారు పౌలుతో కలిగియున్న పగ రోమాలోని సంఘము వారందరితో పంచుకొనినది కాదు (అపొస్తలుల కార్యములు 28:14బి-16ఎ). బహుశ ఈ ప్రత్యేక సువార్తికులు సంఘము ద్వారానైన మంచి పేరు కొరకు ప్రయత్నిస్తున్నట్లుగా మరియు పౌలు ఆ పట్టణానికి ఒక ఖైదీగా తీసుకొని రాబడటాన్ని బట్టి వారు కలవరమొందినట్లుగా కనిపించుచున్నది. అపొస్తలుని పట్ల చూపిన ఆసక్తి విషయంలో కూడ వారు అసూయ కలిగినవారైయుండవచ్చు. వారి యొక్క న్యాయకత్వ పాత్రలను బెదరించినట్టు వారనుకొన్నారు.

ఈ పరిస్థితి యొక్క వింతైన విషయమేమనగా, సువార్తను ప్రకటించు పౌలుకు బంధకాలలో ఖైదీగా "దుఃఖమును కలిగించునని నిర్ణయించుకొనిరి." వారివలె పౌలు కూడ స్వయం-కేంద్రిత ఉద్దేశాలను కలిగియున్నారనుకొనిరి. కాబట్టి వారు, సువార్తను

ప్రకటించుట ఎక్కువ "సఫలీకృతం" అయినట్లయితే ఆయనకు అది దుఃఖమును కలిగించునని ఆలోచించియుండవచ్చు. ఇంకొక సాధ్యమైన కారణం ఏమనగా, బలముగా సువార్త ప్రకటించుట, రోమా అధికారులను బాగా ఇబ్బంది కలిగించి పౌలును మరి కఠినంగా శిక్షించడానికి వారిని ప్రభావితం చేయునని అనుకొనిరి. ఒకవేళ వారు ఈ కోణంలో ఆలోచించియుంటే, వారు కూడ ఎక్కువగా బాధింపబడియుందురు. ఏది ఏమైనప్పటికి అసూయపడుట న్యాయబద్ధమైనది కాదు.

### దేనిగూర్చి మనం ఖచ్చితముగా ఉండగలము

దురుద్దేశాల కొరకు క్రీస్తును ప్రకటించుచున్నది ఎవరు లేదా ఎందుకు అనే దాని గూర్చి మనము ఖచ్చితముగా చెప్పలేము కానీ అపవిత్రమైన కారణాల కొరకు ప్రభువును సేవించుటకు ప్రయత్నించువారు కలరని మనం ఈ పాఠం నుండి నేర్చుకొనగలము. పౌలును గాయపరచగలిగే వారి యొక్క ఉద్దేశములను చూడుము. 15వ వచనము "కొందరు అసూయచేతను కలహబుద్ధిచేతను ... క్రీస్తును ప్రకటించుచున్నారు." ఈ సువార్తికులు పౌలుతో పోటిగా చూసుకొనిరి. అసూయ మరియు కలహబుద్ధి రెండు జతగా వెళ్ళి సంఘమునకు శాపముగా ఉండినవి.

17వ వచనము వారు క్రీస్తును "స్వార్థ లక్ష్యం కొరకు ప్రకటించుచున్నారని" తెలియజేస్తుంది. గ్రీకు భాషలో ఈ వాక్యభాగం యొక్క వాస్తవ అర్థం "కిరాయికి సేవచేయుట.' '[13] తరువాత యిది డబ్బు కొరకు మాత్రమే పనిచేసినవాడు. తమకు *మాత్రమే* ప్రయోజనము చేకూర్చుకొనిన వారిని సూచించబడింది. చివరకు, ఇది రాజకీయములా తయారైంది: ఏ విధముగానైనా సపోర్ట్ పొందుటకు, "ఒకవైపుకు" జనములను ఆకర్షించుకొనుటకైయుంది.

మొదటి శతాబ్దములో అటువంటి క్రైస్తవులున్నారంటే నమ్ముటకు కష్టంగా ఉందా? అటువంటి వారు కొందరు నేడును ఉన్నారని నేను భయపడుచున్నాను. మనము ఇతరుల తప్పులను త్వరగా ఎత్తిచూపగలము, కానీ మనలను మనము చూసుకుందాం. క్రైస్తవ సేవకులైన మన ఉద్దేశాలు "పరిశుద్ధత" కంటే తక్కువగా ఉన్నాయా? ప్రకటించుటకైన ఆసక్తిగల వారికి నేనొక మాట చెప్పాలనుకుంటున్నాను; సువార్త ప్రకటించుట అనేది "మంచిగా జీవించడానికి" లేదా "సులభముగా జీవించడానికి" మార్గము *కాదు.* సువార్త ప్రకటించుట అనేది గౌరవమును మరియు ఆసక్తిని చూరగొనుటకైన పని అయి వుండకూడదు; ఇది ఆత్మలను రక్షించుటకును మరియు దేవునిని మహిమపరచుటకు మార్గము. సువార్త ప్రకటించని వారికి కూడ నేనొక మాట చెప్పాలనుకుంటున్నాను. మనలో ప్రతి ఒక్కరు క్రీస్తు కొరకు *ఏం* చేయాలి, ఎందుకు చేయాలి అని పరీక్షించుకోవాలి. మనము పొగడ్త కొరకు మరియు యితరుల ఆకర్షణ కొరకు కొన్ని పనులు చేస్తాము. "నేను ప్రశంసించబడలేదు" అని పని చేయటం వదలివేస్తామా? ఆయన "పరిశుద్ధమైన ఉద్దేశాలతో" ఆయనను మహిమపరచబడులాగున దేవుడు మనలను దీవించుగాక.

పౌలు దుఃఖముతో మారి ఈ విధంగా చెప్పియుండవచ్చు, "నేను ఇప్పటికే 4 సంవత్సరాలు ఖైదీలో ఉంటిని. ఈ సహింపనలవికాని పరిస్థితులను ఉపయోగించుకొనుటలో నేను నా శక్తికొలది ప్రయత్నం చేసితిని. నేను బోధిస్తున్నాను. పత్రికలు వ్రాస్తున్నాను. మరియు మంచి వైఖరిని కొనసాగించుటకు ప్రయత్నించుచున్నాను. కానీ ఇప్పుడు *నా సొంత*

*సహోదరులే నన్ను బాధపెట్ట ప్రయత్నించుచున్నారు!* ఇది సరికాదు!" కానీ, ఇలా చెప్పుటకు బదులు ఆయన, "అయిననేమి? మిషచేతనేగాని, సత్యముచేతనేగాని, యేవిధముచేతనైనను క్రీస్తు ప్రకటింపబడుచున్నాడు. అందుకు నేను సంతోషించుచున్నాను. ఇక ముందును సంతోషింతును" (18 వచనం). ఇదే "ఒక గొప్ప మనష్యుని యొక్క గంభీరమైన పలుకులు" అని పిలువబడింది.[14] పౌలు తనను గూర్చి చింతకలిగియుండలేదు కానీ, ఆయన సువార్తను గూర్చి చింత కలిగియున్నాడు. ఆయన గూర్చి విమర్శకులు కలిగియున్న ఆలోచనను గూర్చి కలవరపడలేదు గాని, సువార్త ప్రకటించబడుచున్నందుకు సంతోషించుచున్నాడు.

గమనించవలసిన రెండు హెచ్చరికలు క్రమంలో ఉన్నాయి: మొదట, ఫిలిప్పీయులకు 1:18 ఒకని ఉద్దేశములు ముఖ్యమైనవికావని బోధించుటలేదు. మనం ఇంతకు మునుపే గమనించాము ఎందుకు మనము ఏదైనా ఒక విషయాన్ని చేస్తున్నాము అనేది దేవుని యొక్క దృష్టిలో చాలా ముఖ్యమైనది (1 కొరింథీయులకు 13:1–3; రోమీయులకు 16:17, 18; 2 కొరింథీయులకు 9:7 చూడు). రెండవది, ఫిలిప్పీయులకు 1:18 ఇతరుల దురుద్దేశాలను కలిగియుండుటకు సూచించుటకైన ఎటువంటి దృష్టాంతమును కలిగియుండలేదు. పౌలువలె నీవు నేను ప్రేరేపించబడలేదు మరియు ఇతరుల యొక్క ఉద్దేశములను గూర్చి అధికారముతో మాట్లాడలేము. మనం *మన సొంత ఉద్దేశాలను* పరీక్షించుకొందాము. ఇతరుల యొక్క ఉద్దేశములను దేవుడే పరీక్షించునుగాక (హెబ్రీయులకు 4:13; రోమీయులకు 2:16 చూడు).

ఫిలిప్పీయులకు 1:18 నుండి *మనమేమి* నేర్చుకొనగలము? పాడుచేసే చెడు ప్రవర్తనలతో కూడిన ఆలోచనలతో మనసును పాడుచేసు కొనకూడదని మనము నేర్చుకొనవచ్చును. ఎవరైతే నిజమైన లేదా ఊహాజనితమైన చెడు తలంపులతో జీవిస్తుంటారో వారి జీవితం దుఃఖపూరితమగును. ఇంకా, మంచి చేసే వారిని అభినందించుట నేర్చుకొనవచ్చును, చివరకు వారు అట్టి మంచిని పవిత్రమైన ఉద్దేశముల నుండి చేయుటలేదని అనుమానం కలిగినప్పటికిని వారిని మనం అభినందించవలెను. ఇతరులలోని మంచిని చూడాలి గాని చెడును కాదు.

### ఆయన దేవుని కృపా ఏర్పాటును చూచాడు (1:19, 20)

తన యొక్క పరిస్థితిని చూసినప్పుడు పౌలు ఇంకేమి చూడగలిగాడు? "సంతోషమైన ముగింపు"లో సంఘటనలు ముగించుటను చూసెను:

> మరియు నేను ఏ విషయములోను సిగ్గుపడక యెప్పటివలెనే యిప్పుడును పూర్ణధైర్యముతో బోధించుటవలన నా బ్రదుకు మూలముగానైనను సరే, చావు మూలముగానైనను సరే, క్రీస్తు నా శరీరమందు ఘనపరచబడునని నేను మిగుల ఆపేక్షించుచు నిరీక్షించుచున్న ప్రకారముగా మీ ప్రార్థనవలనను, యేసుక్రీస్తుయొక్క ఆత్మ నాకు సమృద్ధిగా కలుగుటవలనను, ఆ ప్రకటన నాకు రక్షణార్థముగా పరిణమించునని నేనెరుగుదును (19, 20 వచనాలు).

ఈ వాక్యములలో, అపొస్తలుడు తాను ఎందుకు సంతోషంగానున్నాడో చెప్పుట కొనసాగించాడు (ఆంగ్లములో "for" అనే మాట 19, 20 వచనాలను 18వ వచనము కలుపుతుంది). ఈ రెండు వచనాలు అధికమైన బలముతో ఒకదానికొకటి కొట్టుకొనుచున్నవి.

19వ వచనములో పౌలు, "నేనెరుగుదును" అని చెప్పాడు. ఇది "తెలుసు" అనుపదానికైన సాధారణ పదం కాదు. కానీ ఇది "నమ్మకమైన జ్ఞానము" అని సూచించుచున్నది.[15] 20వ వచనము పౌలు యొక్క "మనఃపూర్వకమైన అపేక్ష" అని సూచిస్తుంది. "మనఃపూర్వకమైన అపేక్ష" (ఎర్నెస్ట్ ఎక్స్‌పెక్టేషన్) అనునది *apokaradokia* అను మిశ్రమ గ్రీకు పదము నుండి వచ్చినదై ఉపసర్గమైన *apo* ("దూరంగా") నామవాచకము "కారా" ("తల") మరియు క్రియాపదమైన *dokein* ("చూచుటకు")తో మిశ్రమైయున్నది. ఈ పదము "ఆతృత, తీవ్రతతో చూచు, అను పదమును గూర్చియైయున్నది. సమస్తమును వేరొక దానిపై నుండి త్రిప్పి ఒక్క దానిపై లక్ష్యముంచుట."[16]

**పౌలు యొక్క విడుదల**

జరుగుచున్నదానంతటిపై పౌలు తన కన్ను చెదరని దృష్టిని నిలిపెను. ఆయన రెండు మంచి ఫలితాలను చూసెను. మొదటిది ఆయన యొక్క విడుదల: "మీ ప్రార్థనవలనను, యేసుక్రీస్తుయొక్క ఆత్మ నాకు సమృద్ధిగా కలుగుటవలనను ఆ ప్రకటన నాకు రక్షణార్థముగా పరిణమించునని నేనెరుగుదును." డెలివరెన్స్ (విడుదల) అని తర్జుమా చేయబడిన పదము (*soterias* యొక్క రూపము) KJVలో చాలా సర్వసామాన్యంగా "రక్షణ" అని తర్జుమా చేయబడింది. "రక్షణ" అనే పదము మన విశ్వాసానికి ప్రాణాధారమై చాలా విలువైనది. అది స్వాభావికంగా "వ్యర్థమైన" మాటయనుకొని కొన్నిసార్లు మర్చిపోతాము. ఈ వాక్యములోని సందర్భమునుబట్టి ఒకడు తన గండమునుండి తప్పింపబడుటను సూచించునదైయుండును. పౌలు తన మనస్సుతో ఏ విధమైన "విడుదల"/ "రక్షణ"ను కలిగియున్నాడు. దానికి గల కొన్ని సాధ్యతలు ఏమిటి?

- చెరసాల నుండి విడుదలయా? బహుశ అయుండవచ్చు, కానీ పౌలు తన విడుదలను గూర్చి అంత ఖచ్చితమైనవాడైయుండకపోవచ్చు (2:17, 23, 24 చూడు). ఆయన విడుదల చేయబడియుండటానికి దీనిని అన్వయిస్తే "నేనెరుగుదును" అన్న పదము కొంచెము బలముగా కనిపించుచున్నది.
- తన శత్రువుల నుండియైన కరకు ప్రవర్తన మరియు దూషణ నుండి విడుదలయా? అయివుండవచ్చును. పాత నిబంధన గ్రీకు తర్జుమా యోబు 13:16లో యోబు ఉపయోగించిన పదజాలాన్ని పౌలు ఉపయోగించాడు. చాలామంది వ్యాఖ్యానకర్తలు నమ్మినదేమనగా, పౌలు యోబు గ్రంథము నుండి ఈ మాటలు ఎత్తిచూపాడని మరియు యోబు యొక్క అర్థమేమైయుందో అదే పౌలు యొక్క అర్థం అయివుంది. అదేమనగా: "నేను నిర్దోషిగా కనబడుదును" (యోబు 13:18 చూడు).
- నీరో దగ్గరకు వచ్చినప్పుడు కలవరపాటు నుండి విడుదలపొందుటకా? బహుశ; ఇది తరువాత వచనముతో ముడివేస్తుంది. రోమా చట్టసభ యెదుట వాదించుటకు నిలువబడినప్పుడు తను తప్పక క్రీస్తునందు తనకున్న విశ్వాసమును ధైర్యముతో తెలియచేయునని పౌలు ప్రార్థించెను.
- శాశ్వతముగా విడుదలనొందుటయా (రక్షించబడి)? పౌలు తన పూర్ణ

హృదయంతో దీనిని నమ్మెను (ఫిలిప్పీయులకు 1:23; రోమీయులకు 5:9 చూడు).

పౌలు యొక్క "విడుదలను" గూర్చి ఉత్తమమని నేననుకొనిన అర్థమేమనగా, అది చివరగా జ్ఞాపకము చేసుకొనబడిన పాయింటు. ఒక ఆజ్ఞగా, పాపముల నుండి రక్షణగా పౌలు "రక్షణ" అనే పదాన్ని వాడాడు. బహుశ ఇక్కడ "విడుదల" అనే మాట యొక్క ఆలోచన కలయిక జరిగియుండవచ్చు. *ఏదైతే* పౌలు యెడల *జరిగిందో* చిట్టచివరకు అది అతని "విడుదల"యే అయియున్నది.

పౌలు విడుదలకు రెండు విషయాలు సహకరించాయి. మొదటిది, ఫిలిప్పీయుల యొక్క ప్రార్థనా సహకారం: "మీ ప్రార్థనవలనను, యేసుక్రీస్తుయొక్క ఆత్మ నాకు సమృద్ధిగా కలుగుటవలనను, ఆ ప్రకటన నాకు రక్షణార్థముగా పరిణమించునని నేనెరుగుదును" పౌలు వారి కొరకు ప్రార్థించెను (1:3, 4), మరియు వారాయన కొరకు ప్రార్థించిరి (1:19). పౌలు ఎల్లప్పుడు తన తోటి క్రైస్తవుల ప్రార్థనలు అపేక్షించెను (రోమీయులకు 15:30–32; 2 కొరింథీయులకు 1:11; 1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1, 2; ఫిలేమోనుకు 22). క్రైస్తవులు ఒకరికొకరు ప్రార్థన చేసుకొనవలసిన అవసరం ఉంది.

తన విడుదలకై సహకరించిన రెండవ విషయం పరిశుద్ధాత్మ యొక్క సహకారం: "యేసుక్రీస్తు యొక్క ఆత్మ నాకు సమృద్ధిగా కలుగుటవలనను ... నేనెరుగుదును" "కలుగుటవలనను" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము ("supply"; KJV) నుండే మనము ఆంగ్ల పదమైన "కొరస్"ను పొందాము. ఈ పదము యొక్క వాస్తవ అర్థమేమనగా, గ్రీకు పట్టణము ఉత్సవము జరుపుకొనేటప్పుడు గాయకుల యొక్క ఖర్చులను భరించుటను సూచించినది. ప్రభుత్వము ఒక ధనికుడైన పౌరుని నిర్వాహకుల యొక్క ఖర్చులు భరించునట్లుగా కోరును. తుదకు గాయకునితో సహ ఈ అసోసియేషన్ విడిచిపెట్ట బడినప్పటికి, ఈ పదము ఉదారముగా మరియు కావలసిన దానికంటే ఎక్కువ ఇచ్చే ఆలోచనను ఇంకా మిగిల్చియేయుంది.[17] "యేసుక్రీస్తు ఆత్మ" అనునది పరిశుద్ధాత్మ. యేసు పరిశుద్ధాత్మను పంపుటను గూర్చి వాగ్దానము చేసెను మరియు ఆయన దానిని నెరవేర్చెను (యోహాను 14:16, 17; అపొస్తలుల కార్యములు 1:8; 2:1–4). విలియం బార్క్లీ ప్రత్యేక వాక్యభాగమును "యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధాత్మ ఉదారముగా నాకు సహాయం ఇచ్చెను."[18]

పౌలు పరిశుద్ధాత్మ తనకు ఉదారముగా మరియు కావలసిన దానికంటే ఎక్కువ తనకు సహాయం సమకూర్చునని ఆయన ఆకాంక్షించాడు – మరియు ఆ ఆత్మ మనకు కూడ అదే విధంగా అనుగ్రహించును. మనము నీటిలో ముంచబడి క్రైస్తవులమైనప్పుడు పరిశుద్ధాత్మను మనము ఒక వరముగా పొందుదుము (అపొస్తలుల కార్యములు 2:38). దేవుని పిల్లలలో నివాసముండే పరిశుద్ధాత్మ శక్తికును మరియు బలమునకు మూలము (రోమీయులకు 8:11–13, 26–28). ఆయన ఇలా వ్రాస్తున్నప్పుడు "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీయులకు 4:19). ఆయన పరిశుద్ధాత్మ నుండి పొందు సహాయమును కూడ చేర్చియున్నాడు.

## క్రీస్తు ఘనపరచబడుట

పౌలు చూపిన రెండవ మంచి ప్రతిఫలమేమనగా, ఆయన క్రీస్తు హెచ్చించబడుట చూసెను: "మరియు నేను ఏ విషయంలోను సిగ్గుపడక యెప్పటివలెనే యిప్పుడును పూర్ణధైర్యముతో బోధించుటవలన నా బ్రదుకు మూలముగానైనను సరే, చావు మూలముగానైనను సరే, క్రీస్తు నా శరీరమందు ఘనపరచబడునని" (1:19). ఈ ప్రకటన కైసరు యెదుట పౌలు యొక్క ప్రత్యక్షతను ఆశించుచున్న దాని గూర్చియైయుంది. అపొస్తలుడు తాను రాజమందిరములో ధైర్యముగానుంటానని నమ్మియున్నాడు. "సిగ్గుపరచబడడని" మరియు తన జీవితమును దేనికొరకు అప్పగించుకొన్నాడో అది అవమానపరచబడదని నిరీక్షిస్తున్నాడు.

తనకు *సంభవించినవన్నియు* తుదకు క్రీస్తును హెచ్చించునని ఆయన నమ్మియున్నాడు. ఎగ్జాల్టెడ్ "హెచ్చించు" అను పదము "పెంచు" లేదా "మహిమపరచు" అని కూడ తర్జుమా చేయబడెను.[19] ఈ ఆలోచన మొదటగా మనకు కాస్త వింతగా తోచును. ఎందుకనగా యేసు అప్పటికే "పెద్దవాని కంటే పెద్దవాడు," ఎలా పౌలు ఆయనను "పెంచును" లేదా "మహిమపరచును"? మనము కూడ ఎలా చేయగలము? సమాధానమేమనగా, "మనుష్యుల మనస్సులలో ఆయనను హెచ్చించవచ్చును." చివరకు భూతద్దము సహితం ప్రజలకు వస్తువులను మరింత స్పష్టముగా చూచుటకు సహాయపడును. క్రీస్తును కేంద్రముగా కలిగియున్న జీవితము వాస్తవముగా ఆయన ఎవరైయున్నారో చూచునట్లు ప్రజలకు సహకరించును.

క్రీస్తు "(తన) శరీరమందు ఘనపరచబడునని" పౌలు నమ్మియున్నాడు. మన శరీరాలు దేవుని మందిరముగా (1 కొరింథీయులకు 6:19) మరియు ప్రభువునకు సమర్పించవలసినవైయున్నాయి (రోమీయులకు 12:1). "నా బ్రదుకు మూలముగానైను సరే, చావు మూలముగానైనను సరే, ... ఘనపరచబడునని" పౌలు నమ్మియున్నాడు. వేరొక మాటలలో తాను జీవించినప్పటికి లేదా మరణించినప్పటికిని అని అర్థం. బహుశ తరువాత తాను చెరనుండి విడుదలనొందునని అనుకొన్నాడు. కానీ ఆయన సర్వజ్ఞుడుకాడు. *ఏమి* సంభవించినప్పటికి యేసు ఘనపరచబడాలని పౌలు నిశ్చయించుకొన్నాడు.

తనను దూషించు వారిని ఎదుర్కొన్నప్పుడు తాను అవమానపరచబడుటను తొలగించి, మరియు దేవుడు ఘనపరచబడాలని ఆయన అపేక్షించెను. ఈ ఫలితాలకు ఆయన ఘనత తీసుకోవాలనుకొన్నాడా? లేదు. మూల వాక్య భాగములో, "అవమానపరచు" మరియు "హెచ్చించు" రెండునూ *భవిష్యత్* కాలములో యున్నాయి. భవిష్యత్ కాలము వాక్యభాగము యొక్క విషయములో జరిగిన దానిని సూచించుట. ఆశించిన ప్రతిఫలానికి తాను కారణమని పౌలు నమ్మియుండలేదు. *దేవుడే* కారణమైయుండవచ్చునని ఆయన నమ్మాడు.

పౌలు జీవితాన్ని చూసినట్లు మనం చూస్తే ఏమి జరిగినప్పటికిని అవి సమస్తము మంచిగా మారును అని మనము నమ్ముతాము. దేవునితో మన సంబంధములు సరియైనవైతే, మన వైఖరి సరియైనదైతే సమస్తము మనకు మేలుకరంగా జరిగేటట్టు దేవుడు చూస్తాడు (రోమీయులకు 8:28). ఇది ఎంత సమాధాన పూరితమైన మనస్సును మన హృదయాలకు తెచ్చును!

## ముగింపు

పౌలు తన "నిమ్మకాయలను" తీసుకొని "నిమ్మరసము" చేయగలిగాడు. జీవితమును మరియు దాని సమస్యలను పౌలు చూసినట్లే మనము చూచునట్లు నేర్చుకొనుటకు

సహాయపడవా? చాలా ఖచ్చితముగా నేర్పును. నేను ఈ పాఠము పై పనిచేస్తుండగా “ ‘నీ వైఖరిని మెరుగుపరుచుకో రోపర్!’ అని పౌలు నా చెవిలో గుసగుసలాడినట్లు ఒక ప్రత్యేకమైన అనుభూతి కలిగింది!” నేను ఈ పాఠము ముగించబోయే సమయానికి, అది గుసగుస కాదు, కానీ పెద్ద కేకయని నేను నిర్ణయించుకున్నాను! నేను నా దృక్పథమును గురించి ఆలోచించి దాన్ని వృద్ధి చేసుకోవాలి. మరి మీరు?

## గమనిక

మీరు ఈ ప్రసంగాలు ఉపయోగించేటప్పుడు, సువార్తను అంగీకరించుటకు ఆహ్వానమును పలుకుము. మీరు మీ యొక్క శ్రోతలకు, “*ప్రభువు యెడల* మీ యొక్క వైఖరి యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలుపుము. మీరు ఆయనను ప్రేమించుచున్నారా? మరియు నమ్ముచున్నారా? అలాగైతే, మీరు ఆయన చిత్తమును చేసెదరు (యోహాను 14:15; మార్కు 16:16).”

---

సూచనలు

[1]William Barclay, *The Letters to the Philippians, Colossians, and Thessalonians*, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 22. [2]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III with James A. Swanson (Minneapolis: Bethany House Publishers, 1984), 468. [3]Ibid. [4]Barclay, 20; Avon Malone, *Press to the Prize* (Nashville: 20th Century Christian, 1991), 35; Charles R.Swindoll, *Laugh Again* (Dallas: Word Publishing, 1992), 53; Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 67. [5]మీరు నివసించుచున్న ప్రదేశాన్ని బట్టి ఇటువంటి ఉదాహరణను మీరు కనుగొనవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధంలో సముద్రపు ఈగలు అమెరికా సైన్యములకు ముందుగా వెళ్ళి మార్గములను సిద్ధపరచును (తాత్కాలిక బ్రిడ్జ్‌లు, యుద్ధభూములు కూడ ఏర్పరచును). వేరొక ఉదాహరణ ఇతరులు అనుసరించులాగున అడవిలో మార్గమును సిద్ధపరచుట. [6]The information in this paragraph is from a variety of sources, including Wilbur Fields, *Philippians - Colossians - Philemon* (Joplin, Mo.: College Press, 1969), 27; Malone, 36; and Barclay, 21. [7]బహుశ అక్కడ 2,920 కంటే ఎక్కువ వేరువేరు సైనికులు మారియుండవచ్చు. అపొస్తుల చేత మరియు ఆయన బోధలచేత ప్రభావితులైనవారు పౌలునకు కావలివారుగా ఉండేలా డ్యూటీని వరుస క్రమములో వేయమని అభ్యర్థించి యుండవచ్చు. [8]పెద్దపెద్ద కుటుంబాలలో ఎక్కువమంది మగపిల్లలు ఎదురులేని సువార్తికులుగా మారుతారు. బహుశ జ్ఞాపకము చేయబడిన ప్రతి “బంధకాలు” గూర్చిన ఉదాహరణ మీరు ఆలోచించియేయుంటారు. [9]Quoted in Malone, 37. [10]Ibid.

[11]16, 17 వచనాలు KJVలో తలక్రిందులైయున్నాయి. చేవ్రాత ఆధారాలు NASBని ప్రోత్సహించుచున్నాయి, కానీ ఆ వరుసక్రమము వాక్యభాగము యొక్క అర్థాన్ని మార్చలేదు. [12]ఇది రోమీయులకు వ్రాసిన పత్రిక A.D. 57 ప్రారంభ వసంత ఋతువులో వ్రాసినట్లు ఊహించును మరియు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక రోమాలో పౌలు యొక్క మొదటి ఖైదు ముగింపు సమయంలో సుమారు A.D. 62లో వ్రాసియుండ వచ్చునని ఊహిస్తుంది. [13]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, Ltd., 1971), 166. General information in this paragraph came from Barclay, 23. [14]D. A. Hayes, quoted in James Burton Coffman, *Commentary on Galatians, Ephesians, Philippians, Colossians* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1977), 269. [15]Pat Edwin Harrell, *The Letter of Paul to the Philippians*, The Living Word Commentary series, ed. Everett Ferguson (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 68. [16]Barclay, 26. Other definitions include “a watching that turns the head” (Harrell, 70) and “to turn the head and focus one's faculties intently on an object or goal” (Malone, 39). [17]Harrell, 68; Wiersbe, 69. [18]Barclay, 24. [19]Harrell, 70.